ECIL Paper Clippings - Dt. 21.9.2012

The New Indian Express

# ECIL Constructs Halls at 2 Schools

**Express News Service**



Member of the National Commission for SCs Lata Priya Kumar inaugurating the multi-purpose hall at MPUP School in Harijanwada in Hyderabad on Thursday | Express Photo

**Hyderabad:** Latha Priya Kumar, member of the National Commission for Scheduled Castes on Thursday inaugurated Multi-purpose halls in two government schools constructed by Electronics Corporation of India Limited (ECIL).

The ECIL has constructed these halls as part of its Corporate Social Responsibility (CSR) initiative. The Hall at Mandal Parishad Upper Primary School (MPUPS), Harijanwada, Gandhinagar is constructed at a cost of ₹8 Lakhs and the hall at Zilla Parishad High School (ZPHS), Kushaiguda with ₹11 Lakhs. The halls will enable the students to have their mid-day meals and teachers to conduct special events & to teach with audio-visual aids.

Speaking on the occasion, Latha Priya Kumar thanked ECIL for providing infrastructure to schools which catered to the marginalised sections of society. She urged the students to take care of the furniture.

Explaining ECIL's CSR activities, Maj Gen Sanjeev Loomba, acting chairman and managing director, ECIL and chairman of ECIL's CSR committee, said that ECIL has earmarked more than ₹2 crore for improving infrastructure and imparting computer education in schools in the ECIL's neighbourhood. GHMC corporators Kotha Rama Rao and Singireddy Dhanpal Reddy, P Sudhakar, director (technical) and Shri Ram Prasad, mandal education officer Keesara were present on the occasion.

The Hindu Businessline
Dt. 22.9.2012

HYDERABAD
THE HINDU • BUSINESS LINE
SATURDAY, SEPTEMBER 22, 2

# ECIL builds halls in schools

**Our Bureau**

*Hyderabad, Sept. 21*

ECIL, the public sector electronics major has constructed multi-purpose halls in two schools for the poor as part of its efforts to strengthen physical infrastructure in education sector in its neighbourhood.

Latha Priya Kumar, Member, National Commission for Scheduled Castes, inaugurated these halls.

She asked the students to take care of the furniture and optimally utilise the facilities, in furthering their education and career.

The beneficiaries are the Mandal Parishad Upper Primary School (MPUPS), Harijanwada, Gandhinagar and the Zilla Parishad High School (ZPHS), Kushaiguda. ECIL has invested approximately Rs 20 lakh.

These will enable the students to have their mid-day meals and the teachers to conduct special events and to teach with the aid of audio-visuals, a release said.

Sanjeev Loomba, Acting Chairman and Managing Director, ECIL, said: "We have earmarked more than Rs 2 crore for improving educational physical infrastructure and imparting computer education in schools in the neighbourhood".

Kotha Rama Rao, Singireddy Dhanpal Reddy, Corporators and Ram Prasad, Mandal Education Officer, Keesara also participated in the event.

*Somasekhar.m@thehindu.co.in*

ECIL Press Clippings - Dt. 21.9.2012

# ఈసీఐఎల్ చేస్తున్న కృషి అభినందనీయం

AJ 21/9/2012

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యురాలు లతాప్రియకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న లతా ప్రియకుమార్

ఏఎస్‌రావునగర్, సెప్టెంబరు 20(ఆన్‌లైన్): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ విద్యాభివృద్ధికి ఈసీఐఎల్ కంపెనీ చేస్తున్న కృషి అభినందనీయమని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యురాలు లతాప్రియకుమార్ పేర్కొన్నారు. ఈసీఐఎల్ ఆర్థిక సహాయంతో కాప్రా సర్కిల్‌లోని గాంధీనగర్, కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సీఎస్ఆర్) పథకం కింద సామూహిక అవసరాల నిమిత్తం నూతనంగా నిర్మించిన గదులను ఆమె ప్రారంభించారు. అనంతరం ఈసీఐఎల్ కంపెనీ సీఎండీ సంజీవ్‌లుంబా అధ్యక్షతన జరిగిన సమావేశంలో లతాప్రియకుమార్ మాట్లాడుతూ చదువు అనే ఆయుధాన్ని సద్వినియోగం చేసుకుని అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కాగలిగారని గుర్తుచేశారు. ఈసీఐఎల్ సీఎండీ సంజీవ్‌లుంబా మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఈసీఐఎల్ టెక్నికల్ డైరెక్టర్ శుభాకర్, కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి ధనపాల్‌రెడ్డి, కీసర ఎంపీపీ రాంప్రసాద్, నాయకులు సిహెచ్ మల్లేష్‌వంకరాజ్, జి.ఇంద్రయ్య, అల్లం బాలయ్యయాదవ్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంద్రారెడ్డి, రాంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Andhra Jyothi

# ఇసిఐఎల్ సేవలు ప్రశంసనీయం

VA 21/9

కాప్రా, (వి.వి): సామాజికసేవతో సమాజాభివృద్ధికి స్వచ్ఛందంగా పాటుపడుతున్న ఇసిఐఎల్ సంస్థను ఆదర్శంగాతీసుకుని స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేటర్ కంపెనీలు కూడా తమ వంతు బాధ్యతగా సమాజాభివృద్ధిలో పాలుపంచుకోవాలని జాతీయ ఎస్సీ కమిషనర్ లతప్రియా కుమారి పేర్కొన్నారు. గురువారం కాప్రా గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఇసిఐఎల్ కార్పొరేట్ డెవలప్‌మెంట్ నిధులతో నిర్మించిన డైనింగ్, కామ్యునిటి హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథి పాల్గొన్నారు. కార్పొరేటర్లు కొత్త రామారావు, ధనపాల్‌రెడ్డి, ఎంజిటి. రామరాజు, సంస్థ సిఎండి సంజీవ్‌లూంబా, వంకరాజ్ మల్లేష్, బాలకోటేష్, ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Vishalandhra

# ప్రభుత్వ జడ్పీ హైస్కూల్‌లో మల్టీపర్పస్ భవనం ప్రారంభం

కుషాయిగూడ, సెప్టెంబర్ 20 (టీ మీడియా): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఈసీఐఎల్ సంస్థ ఆర్థికసహాయం అందించడం అభినందనీయమని జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యురాలు లతాప్రియాకుమార్ అన్నారు. కుషాయిగూడలోని జడ్పీ హైస్కూల్‌లో గురువారం ఈసీఐఎల్ సంస్థచే రూ.11లక్షల చే మల్టీపర్పస్‌హాలును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కీసర మండలంలోని కాప్రా, కుషాయిగూడ, నాగారం ప్రాంతాలలో పాఠశాలల అభివృద్ధికి ఈసీఐఎల్ సంస్థ చేపడుతున్న కార్యక్రమంలో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్‌రెడ్డి మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్‌లో పాఠశాలలకు ఈసీఐఎల్ సంస్థ ఆర్థికసహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ మల్టీపర్పస్ భవనాన్ని సమావేశాలు నిర్వహించడానికి, విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి, ఇతర కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ కంపెనీ యాక్టింగ్ ఎండి సంజీవ్‌లుంబ, కాప్రా కార్పొరేటర్ కొత్త రామారావు, ఈసీఐఎల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి లక్ష్మీనారాయణ, ఈపోసీ అధ్యక్షుడు కృష్ణప్రసాద్, రాఘవాచారి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గాంధీ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ...**

ఏఎస్‌రావునగర్: కాప్రా సర్కిల్ పరిధిలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో రూ.7.80లక్షల వ్యయంతో ఈసీఐఎల్ ఆర్థికసహాయంతో నిర్మించిన మల్టీపర్పస్ భవనాన్ని జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యురాలు లతా ప్రియాకుమార్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ కొత్త రామారావు, చర్లపల్లి కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్‌రెడ్డి, ఈసీఐఎల్ యాక్టింగ్ సీఎండీ మేజర్ సంజీవ్‌లుంబ, టెక్నికల్ డైరెక్టర్ సుధాకర్, ఈసీఐఎల్ స్టాఫ్ వర్కర్స్ నాయకులు యాదగిరిరావు, గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్.మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.చంద్రారెడ్డి, టీడీపీ రంగారెడ్డి జిల్లా నాయకులు వంకరాజ్ మల్లేష్, మాజీ కౌన్సిలర్ బాలమ్మ, కృష్ణప్రసాద్, బి.రాములు తదితరులు పాల్గొన్నారు.

Namaste Telangana

Prajasakthi
Dt. 28.9.2012

# ఇసిఐఎల్ నిధులతో మల్టీపర్పస్ హాళ్లు ప్రారంభం



మాట్లాడుతున్న లత ప్రియకుమారి

కాప్రా : కాప్రా సర్కిల్ పరిధిలోని గాంధీనగర్, ఇసిసి హెచ్ఎస్ కుషాయిగూడలో నిర్మించిన మల్టీపర్పస్ హాళ్లను నేషనల్ షెడ్యూల్ కాస్ట్ కమిషన్ సభ్యురాలు లత ప్రియకుమారి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ఆవరణంలో అన్ని రకాలుగా ఉపయోగపడే విధంగా ఇసిఐఎల్ సంస్థ తన నిధుల నుంచి హాళ్లను నిర్మించడం హర్షణీయమన్నారు. వీటిని శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇసిఐఎల్ సిఎండి మేనేజర్ జనరల్ సంజీవ్‌లాల్ మాట్లాడుతూ గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో ఏడు లక్షల ఎనభై వేలతో, కుషాయిగూడ జిల్లాపరిషత్‌లో 10.80లక్షలతో ఈ హాళ్లను నిర్మించినట్లు తెలిపారు. సమావేశాలు, పాఠాలు బోధించుకోవడానికి ఇవి అనువుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇసిఐఎల్ టెక్నికల్ డైరెక్టర్ పి సుధాకర్, కాప్రా, చర్లపల్లి కార్పొరేటర్లు కొత్తరామారావు, ధన్‌పాల్‌రెడ్డి, ఇసిఐఎల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి యాదగిరిరావు, కార్యదర్శి మహేష్, గాంధీనగర్ హెడ్‌మాస్టరు చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



మల్టీపర్పస్ హాళ్లను ప్రారంభిస్తున్న లత ప్రియకుమారి

Eenadu - 21-9-2012

# విద్య కోసం నిధుల ఖర్చు అభినందనీయం



పాఠశాల గదులను ప్రారంభిస్తున్న లత ప్రియ, కార్పొరేటర్లు

కుషాయిగూడ, కాప్రా, న్యూస్‌టుడే: సామాజిక బాధ్యతగా ఈసీఐఎల్ సంస్థ విద్యాలయాలకు నిధులను ఖర్చు చేయటం అభినందనీయమని కేంద్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు లత ప్రియకుమార్ పేర్కొన్నారు. ఈసీఐఎల్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్కీం కింద సుమారు రూ.11లక్షల నిధులతో కుషాయిగూడ, రూ. 8లక్షల నిధులతో కాప్రా ప్రభుత్వ పాఠశాలల్లో వేర్వేరుగా నిర్మించిన తరగతి గదులు 'మల్టీపర్పస్' హాల్‌ను గురువారం ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లత ప్రియ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలకు సంస్థలు అందజేస్తున్న పరికరాలు, ఇతర వస్తువులు, తదితర వాటిని భావి తరాలకు ఉపయోగపడే విధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ సీఎండీ రిటైర్డ్ మేజర్ జనరల్ సంజయ్ లాంబా మాట్లాడుతూ ఈసీఐఎల్ సంస్థ బాధ్యతగా విద్యా వైద్య సేవా కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ టెక్నికల్ డైరెక్టర్ పి.సుధాకర్, మండల విద్యాధికారి రాంప్రసాద్, స్థానిక కార్పొరేటర్లు ధనపాల్‌రెడ్డి, కొత్తరామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Sakshi - 21-9-2012

# ఈసీఐఎల్ సేవలు అభినందనీయం

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యురాలు లతాప్రియకుమార్



గదులను ప్రారంభిస్తున్న లతాప్రియకుమార్

కాప్రా, న్యూస్‌లైన్: ఈసీఐఎల్ వంటి సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనివ్వడం అభినందనీయమని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యురాలు లతాప్రియ కుమార్ అన్నారు. ఈసీఐఎల్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) ప్రాజెక్టులో భాగంగా కాప్రా సర్కిల్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మించిన గదులు, మల్టీ పర్పస్ హాల్, టాయిలెట్స్‌ను గురువారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా లతాప్రియకుమార్, ఈసీఐఎల్ సీఅండ్ఎండీ మేజర్ జనరల్ సంజీవ్‌లాంబా, కాప్రా కార్పొరేటర్ కొత్తరామారావు, చెర్లపల్లి కార్పొరేటర్ ఎస్.ధనపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సమానత్వం సాధించడానికి విద్య ఒక శక్తిగా తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ సౌకర్యం లేక విద్యార్థినుల డ్రాపౌట్స్ ఎక్కువగా ఉంటున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులంతా ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ టెక్నికల్ డైరెక్టర్ సుధాకర్, కీసర ఎంఈవో రాంప్రసాద్, ఈసీఐఎల్ అధికారులు బాలకోటేశ్వర్‌రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.